సామాన్యుడి గొంతుగా.. సామాజిక సమర వేదికగా..

# మన చౌరాస్తా

The Complete News way

మన చౌరాస్తా Telugu News Channel

సంపుటి : 02 | సంచిక : 74 | ఎడిటర్ : ఉప్పలంచి నరేందర్ | శనివారం | 05.07.2025



- అబద్ధాల ప్రచారంలో మోదీ సిద్ధహస్తుడు
- విదేశీలు చుట్టే మోదీకి.. మణిపూర్ వెళ్లే తీరిక లేదు
- తెలంగాణకు 11 ఏళ్లలో చేసింది శూన్యం
- కాంగ్రెస్ సామాజిక న్యాయ సమరభేరి సభలో ఖర్గే

## కేంద్రంలో అధికారంలోకి వస్తాం..

# దేశాన్ని రక్షిస్తాం

**హైదరాబాద్, మన చౌరాస్తా :**

తెలంగాణలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చినట్లే.. కేంద్రంలో సైతం కాంగ్రెస్ ప్రభుత్వం కొలువు తీరుతుందని ఏఐసీసీ అధ్యక్షులు, ఎంపీ మల్లికార్జున్ ఖర్గే ధీమా వ్యక్తం చేశారు. దేశరక్షణ కాంగ్రెస్ పార్టీకే సాధ్యమని ఆయన పురుద్ఘాటించారు. విదేశాలు తిరుగుతున్న మోడీ, మణిపూర్‌కు మాత్రం ఇప్పటి వరకు వెళ్లలేదని అన్నారు. శుక్రవారం హైదరాబాద్‌లోని ఎల్బీ స్టేడియంలో కాంగ్రెస్ పార్టీ సామాజిక న్యాయ సమరభేరి సభలో భాగంగా పార్టీ నేతలు, కార్యకర్తలను ఉద్దేశించి ఆయన ప్రసంగించారు. ఈ సందర్భంగా మల్లికార్జున్ ఖర్గే మాట్లాడుతూ.. దేశ ప్రజలకు ప్రధాని మోదీ చెప్పేవన్నీ అబద్ధాలేనన్నారు. దేశానికి ప్రధాని మోదీ, కేంద్ర హోమ్ శాఖ మంత్రి అమిత్ షా చాలా చాలా చేశామని గొప్పలు చెప్పుకుంటున్నారని ఎద్దేవా చేశారు. కానీ వాళ్లు ఈ దేశానికి, తెలంగాణకు చేసిందేమిటని సూటిగా ప్రశ్నించారు. నెహ్రూ, ఇందిరాగాంధీ హయాంలోనే ఈ ప్రాంతం అభివృద్ధి చెందిందన్నారు. ఇప్పటి వరకు ప్రధాని మోదీ 42 దేశాలు తిరిగారని గుర్తు చేశారు. కానీ ప్రజలు చనిపోతున్నా.. మణిపూర్ మాత్రం ఆయన వెళ్లలేదని మండిపడ్డారు. పాకిస్థాన్‌ను ఏదేదో చేస్తామని మోదీ ప్రభుత్వం ప్రకటించార న్నారు. కానీ ఎందుకు ఏం చేయలేదని మోదీ ప్రభుత్వాన్ని ఆయన నిలదీశారు. పాకిస్తాన్‌పై యుద్ధం చేయకుండా.. మిమ్మల్ని ఎవరు ఆపారంటూ సందేహం వ్యక్తం చేశారు. పలహ్గాం ఘటన తరవాత ఆపరేషన్ సింధూర్‌కు కాంగ్రెస్ మద్దతు ప్రకటించిందని గుర్తు చేశారు. దేశ ఆర్థిక పరిస్థితిని ప్రధాని మోదీ చిన్నాభిన్నం చేశారు. పాకిస్థాన్‌తో యుద్ధం చేయాలని 'ఆపరేషన్ సిందూర్'కు రాహుల్‌గాంధీతో పాటు కాంగ్రెస్ కూడా సంపూర్ణ మద్దతు ఇచ్చింది. మరి మోదీ ఎందుకు యుద్ధాన్ని మధ్యలోనే ఆపేశారు? అమెరికా



అధ్యక్షుడు ట్రంప్ ఫోన్ చేయగానే యుద్ధం ఆపేశారు.. కానీ ఆ విషయంపై ప్రధాని నోరు విప్పరు. మణిపూర్ ఈ దేశంలో భాగం కాదా? మణిపూర్ వాసులు భారతీయులు కాదా?అఖిలపక్ష సమావేశానికి ప్రధాని రాలేదు.. బిహార్ ఎన్నికల ప్రచారంలో ఆయన బిజీగా ఉన్నారు' అని ఖర్గే విమర్శించారు. ప్రధాని మోదీలాగా ఇందిరాగాంధీ ప్రధానిగా ఉన్నప్పుడు భయపడ లేదన్నారు. ఎవరు వచ్చినా బంగ్లాదేశ్‌కు స్వాతంత్యర్ర కల్పిస్తామని ఇందిరాగాంధీ ప్రకటించారని.. అదే పని ఆమె చేసి చూపించారన్నారు. క్షమాపణలు చెప్పడమే బీజేపీ, ఆర్ఎస్ఎస్‌ల పని అంటూ అయన ఎద్దేవా చేశారు. రాజ్యాంగం నుంచి లౌకిక అనే పదాన్ని తీసి వేయాలని బీజేపీ చూస్తోందని విమర్శించారు. సెక్యులర్ అనే పదం రాజ్యాంగంలోనే లేదని బీజేపీ చెపుతుందన్నారు. రాజ్యాంగం నుండి లౌకిక పదాన్ని తీసేయారని తాను చాలెంజ్ చేస్తున్నానని ఈ సందర్భంగా ఖర్గే ప్రకటించారు. సెక్యులర్ అనే పదం బీజేపీ ప్రణాళికలో రాసుకున్నారని వివరించారు. సెక్యులర్ అనే పదంతో మీకు ఇబ్బంది ఉంటే మీ పార్టీ ప్రణాళిక నుంచి తీసివేయాలని బీజేపీ అగ్రనేతలకు ఖర్గే బహిరంగ సవాల్ విసిరారు. తెలంగాణలో కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు కష్టపడి పని చేశారన్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ గెలిచిందంటే.. అది కార్యకర్తల కృషి ఫలితమేనని స్పష్టం చేశారు. రేవంత్, భట్టి, మంత్రులు కాంగ్రెస్ పార్టీ గెలుపు కోసం కృషి చేశారన్ని వివరించారు. కేసీఆర్, బీజేపీ కలిసి తెలంగాణలో కాంగ్రెస్ పార్టీని అడ్డుకుంటున్నారన్నారు. కానీ తెలంగాణ ప్రజలు మాత్రం ఈ రెండు పార్టీలను ఓడిరచారని గుర్తు చేశారు. తెలంగాణలో కాంగ్రెస్ పార్టీ గెలుస్తుందని గతంలో తాను చెప్పానని వివరించారు. కాంగ్రెస్ హయాంలోనే తెలంగాణలో 50కిపైగా కేంద్ర సంస్థలు వచ్చాయని గుర్తు చేశారు. తెలంగాణకు ఈ 11 ఏళ్లలో ఏం ఇచ్చారంటూ ప్రధాని మోదీని ఈ సందర్భంగా ఖర్గే సూటిగా ప్రశ్నించారు. గతంలో రైతులు, మహిళలు, నిరుద్యోగులను కేసీఆర్ మోసం చేశారు. ప్రధాని మోదీ, అమిత్‌షా అబద్ధాలు చెప్పి కేంద్రంలో అధికారంలోకి వచ్చారు. తెలంగాణలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం కల్పించాం. హైదరాబాద్‌కు మోదీ చేసింది శూన్యం. రేవంత్‌రెడ్డి ప్రభుత్వం పేదలకు సన్నబియ్యం అందిస్తోంది. రైతు భరోసా కింద రైతుల ఖాతాల్లో రూ.8,200 కోట్లు జమ చేశారు. ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలను నెరవేరుస్తోంది. గిగ్ వర్కర్ల హక్కుల కోసం రాష్ట్ర ప్రభుత్వం చట్టం తీసుకొస్తోంది. దేశంలో తొలిసారి కులగణన చేపట్టింది తెలంగాణ ప్రభుత్వమే. బీసీల రిజర్వేషన్ల కోసం కాంగ్రెస్ పార్టీ పని చేస్తోందన్నారు.



2

### భూభారతి దరఖాస్తులపై

## దృష్టి పెట్టండి

- జనగామ కలెక్టర్ రిజ్వాన్ బాషా



3

### సాయుధ పోరాట యోధుడు

## దొడ్డి కొమురయ్య

- జిల్లా వ్యాప్తంగా వర్ధంతి సభలు



4

### జోరుగా బతుకమ్మ కుంట

## అభివృద్ధి పనులు

- నిత్యం పర్యవేక్షిస్తున్న అడిషనల్ కలెక్టర్

## హైదరాబాద్‌కు తరలిన
# జనగామ కాంగ్రెస్ నేతలు

**జనగామ, మన చౌరాస్తా :** హైదరాబాద్ లో ఎల్‌బీ స్టేడియంలో జరిగిన కాంగ్రెస్ భారీ బహిరంగ సభకు జనగామ ఆ పార్టీ శ్రేణులు పెద్ద తరలి వెళ్లాయి. శుక్రవారం డీసీసీ అధ్యక్షులు, నియోజకవర్గ ఇంచార్జ్ కొమ్మూరి ప్రతాప్ రెడ్డి ఆధ్వర్యంలో జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయం నుంచి నియోజకవర్గంలో ఉన్న అన్ని గ్రామాలు నాయకులు, కార్యకర్తల బయలుదేరి వెళ్లారు. జనగామ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ బనుక శివరాజ్ యాదవ్, జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షుడు గంగం నరసింహారెడ్డి, జనగామ పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు చెంచారపు బుచ్చిరెడ్డి, జనగామ , తరిగొప్పుల, నర్మెట మండలాల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు లింగాల నర్సిరెడ్డి, యాదగిరి గౌడ్ రాజబోయిన లక్ష్మీనారాయణ, పీఏసీఎస్ డైరెక్టర్ వంగాల మల్లారెడ్డి, ఏఎంసీ డైరెక్టర్లు నామాల శ్రీనివాస్, బన్సీ నాయక్, దిశ సభ్యులు బక్క శ్రీనివాస్, అన్ని గ్రామాల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, మున్సిపల్ వార్డు అధ్యక్షులు,సీనియర్ కాంగ్రెస్ నాయకులు తుపాకుల రాములు, పర్శరాములు, శ్రీధర్, నిఖిల్,రఘు, శేఖర్, అరవింద్ తదితరులు వెళ్లిన వారిలో ఉన్నారు.









# భూభారతి దరఖాస్తులను పరిష్కరించాలి

- మెరుగైన వైద్యం అందించాలి
- సీజనల్ వ్యాధుల పట్ల జాగ్రత్త
- కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్

**దేవరుప్పుల, మన చౌరాస్తా :** రెవెన్యూ పరంగా వివిధ అంశాల్లో ఎలాంటి పెండింగ్ ఉండకూడదని, మండలాల్లో వైద్య సేవలు మెరుగు పడాలని, ప్రభుత్వం రూపొందించిన మెనూ ప్రకారం విద్యార్థులకు భోజనం అందించాలని కలెక్టర్ రిజ్వాన్ భాషా షేక్ ఆదేశించారు. శుక్రవారం దేవరుప్పుల మండల తహసీల్దార్ కార్యాలయం, ప్రాథమిక ఆరోగ్య కేంద్రం, కేజీవీబీని కలెక్టర్ సందర్శించారు. ముందుగా మండల తహసీల్దార్ కార్యాలయంకి వెళ్లిన కలెక్టర్ భూభారతి సదస్సుల్లో వచ్చిన దరఖాస్తులను త్వరగా ఆన్‌లైన్‌లో నమోదు చేసి విచారణ పూర్తి చేయాలన్నారు. వివిధ సమస్యల పైన ప్రజలు ఇచ్చిన దరఖాస్తులను వీలైనంత త్వరగా పరిష్కరించాలన్నారు. అనంతరం పీహెచ్‌సీకి వెళ్లి సంబంధిత రిజిస్టర్లను కలెక్టర్ పరిశీలించారు. ఓపీ, ఇన్ పేషంట్, డెలివరీ, ఫార్మసి,వ్యాక్సిన్, అసంక్రామిత వ్యాధుల రిజిస్టర్లను పరిశీలించి ఎప్పటికప్పుడు వాటిని అప్డేట్ చేయాలన్నారు పీహెచ్‌సీలో నార్మల్ డెలివరీ అయ్యేల చూడాలని మెడికల్ అధికారికి సూచించారు. క్లిష్ట తరంగా ఉండే కేసులను మాత్రమే ఎంసీహెచ్‌కు పంపాలన్నారు. టీబీ ముక్త భారత్ కార్యక్రమంలో భాగంగా టీబీ బారిన పడే అవకాశం ఉన్న వారిని గుర్తించి, స్క్రినింగ్ చేసి అవసరమైన వారికీ ఎక్స్ రే చేసి , టీబీ నిరార్ధణ పరీక్షకి ల్యాబ్‌కు పంపాలన్నారు. డాక్టర్లు 24 గంటలు అందుబాటులో ఉండాలన్నారు. చివరగా కేజీవీబీకి వెళ్లి మధ్యాహ్నా భోజనాకికి సంబందించిన రిజిస్టర్‌ను పరిశీలించి మెనూ తప్పకుండా పాటించాలన్నారు. విద్యార్థులు మంచిగా తినాలని ఆరోగ్యం గా ఉండాలని, చదువు మీద శ్రద్ధ పెట్టాలని సూచించారు. కార్యక్రమంలో మండల తహసీల్దార్, మెడికల్ ఆఫీసర్, కేజీబీవీ ప్రిన్సిపాల్ తదితరులు పాల్గొన్నారు.

# దొడ్డి కొమరయ్య ఆశయాలను కొనసాగించాలి




జనగామ, మన చౌరాస్తా : తొలి సాయుధ పోరాట యోధుడు దొడ్డి కొమరయ్య ఆశయాలను కొనసాగించాలని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా అన్నారు. శుక్రవారం కొమరయ్య వర్ధంతి జిల్లా వెనుకబడిన తరగతుల అభివృద్ధి అధికారి రవీందర్ ఆధ్వర్యంలో కలెక్టరేట్ లో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ రిజ్వాన్ భాషా తదితరులు కొమరయ్య చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ తెలంగాణ రైతాంగ పోరాటంలో వెనుకబడిన తరగతుల కులాలకు అండగా నిలబడిన దొడ్డి కొమరయ్య మహోన్నత వ్యక్తి అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో కురుమ సంఘం జిల్లా అధ్యక్షుడు కంచె రాములు, పట్టణ అధ్యక్షుడు బల్దే మల్లేశం, పట్టణ కార్యదర్శి జూకంటి శ్రీశైలం, కోశాధికారి ఎంద్రు వైకుంతం, యాదవ సంఘం పట్టణ అధ్యక్షుడు కానుగంటి ముత్తయ్య, పద్మశాలి సంఘం జిల్లా అధ్యక్షుడు వేముల బాలరాజు, రజక సంఘం జిల్లా సెక్రటరీ పదునూరి మాదార్, కల్లుగీత కార్మిక సంఘం ప్రధాన కార్యదర్శి బల్దే వెంకట మల్లయ్య, కోపా అధ్యక్షుడు కర్రే కృష్ణ, జిల్లా వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ సిబ్బంది పాల్గొన్నారు.




## 6న యోగ సింధూర్ విజయోత్సవ సభ

**నల్లగొండ, మన చౌరాస్తా :** ఈనెల 6న హైదరాబాద్ గచ్చిబౌలిలోని టీహబ్‌లో నిర్వహించే యోగా సింధూర్ విజయోత్సవ సభ పోస్టర్‌ను శాసన మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి శుక్రవారం నలగొండలోని ఆయన నివాసంలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక్కరికి యోగా ఎంతో అవసరమని, ఆరోగ్య భారత్ ఆధ్వర్యంలో యోగా సిందూర్ ఏర్పాటు చేసి లక్ష మందికి పైగా యోగా దినోత్సవం లో పాల్గొనడంతో పాటు సైనికులకు ఆర్థిక సహాయం చేయడం ఎంతో అభినందనీయమని అన్నారు. యోగా సింధూర్ అధ్యక్షుడు కే శివ దుర్గాప్రసాద్ మాట్లాడుతూ ఆదివారం జరిగే కార్యక్రమంలో యోగాలో నిష్ణాతులను సన్మానించి, విరాళాల ద్వారా వచ్చిన మూడు లక్షల 40 వేల రూపాయలను సైనికులకు అందజేయనున్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో కోమటిరెడ్డి ప్రతి ఫౌండేషన్ సీఈవో ఎంపీ గోన రెడ్డి, యోగా సింధూర్ ఫౌండర్ డాక్టర్ యోగ నారాయణ, విద్యుత్ శాఖ ఏడి రామడుగు శ్రీధర్, యోగ గురూజీలు రాపోలు వెంకటేశ్వర్లు, సింగం ప్రవీణ్ యాలాద్రి, కంది భజరంగ్ ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.



## ప్రజా సమస్యలపై సీపీఎం ఇంటింటి సర్వే

**జనగామ, మన చౌరాస్తా :** సీపీఎం జనగామ పట్టణ కమిటీ ఆధ్వర్యంలో శుక్రవారం జనగామ పట్టణంలోని ఒకటో వార్డు, రెండో వార్డులో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను తెలుసుకున్నారు. అనంతరం పార్టీ పట్టణ కమిటీ సభ్యులు బాల్నే వెంకట మల్లయ్య మాట్లాడుతూ జనగామ పట్టణంలో 75 వేల మంది నివసిస్తున్నారని, ఎదుర్కొంటున్న సమస్యలను తెలుసుకునేందుకు ఇంటింటి సర్వే చేస్తున్నట్టు చెప్పారు. పారిశుద్ధ్యం, వీధిలైట్లు, కోతులు, కుక్కలు, పందులు, దోమలు సమస్యలతో ప్రజలు ఇబ్బంది పడుతున్నారని తెలిపారు. వీటిని అధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి కృషి చేస్తామన్నారుజ. కార్యక్రమంలో సీపీఎం కార్యదర్శులు ముసిపట్ల జయ, తేరా అందాలు, ఏనుగుల కమల, కల్లెపు జ్యోతి, మోడీ రాములు, పాల్ రాజు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా డా.సుగుణాకర్ రాజు బర్త్ డే



**జనగామ, మన చౌరాస్తా :** ప్రముఖ డాక్టర్ సుగుణాకర్ రాజు జన్మదిన వేడుకలు శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అతిథి ఆర్ఫన్ హౌస్ పిల్లలతో కలిసి జన్మదిన వేడుకలను జరుపుకున్నారు. ఆయన పుట్టిన రోజు సందర్భంగా అభిమానులు, బంధుమిత్రులు రక్తదానం చేసి వారి అభిమానాన్ని చాటుకున్నారు. 50 యూనిట్ల రక్తాన్ని సేకరించి రెడ్ క్రాస్ బ్లడ్ బ్యాంక్ వారికి అందజేశారు. కార్యక్రమంలో లయన్స్ క్లబ్ ఆబాద్ జనగామ ప్రెసిడెంట్ కారంపాడి సతీష్, మిలీనియం క్లబ్ ప్రెసిడెంట్ బండ భిక్షపతి, సీనియర్ జర్నలిస్ట్ కన్నా పరశురాములు, లయన్ వెంకటేష్, లయన్ పజ్జూరి లక్ష్మీనరసయ్య, గండి నాగరాజు, గ్రీన్ హోప్ సొసైటీ అధ్యక్షురాలు దూసరి ధనలక్ష్మి, రాజు తదితరులు పాల్గొన్నారు.





# సాయుధ పోరాటానికి స్ఫూర్తి ప్రదాత దొడ్డి కొమురయ్య

### సీపీఎం జిల్లా కార్యదర్శి మోకు కనకారెడ్డి



**జనగామ, మన చౌరాస్తా:** తెలంగాణ సాయుధ పోరాటానికి స్ఫూర్తి ప్రదాత, నైజాం తూటాలకు నేలరాలిన తొలి అమరుడుదొడ్డి కొమురయ్య సీపీఎం జిల్లా కార్యదర్శి మోకు కనకారెడ్డి కొనియాడారు. శుక్రవారం సీపీఎం జనగామ జిల్లా కార్యాలయంలో నిర్వహించిన కొమురయ్య వర్ధంతి సభకు పార్టీ పట్టణ కార్యదర్శి జోగు ప్రకాష్ అధ్యక్షత వహించగా కనకారెడ్డి పాల్గొని మాట్లాడారు. నిజాం నిరంకుశ పాలన, భూస్వాముల అణిచివేత, అరాచకాలు, వెట్టిచాకిరికి వ్యతిరేకంగా రైతులు, కూలీలు,పేదలు చేసిన ఒక చారిత్రక తిరుగుబాటు తెలంగాణ రైతాంగ సాయిధ పోరాటం అన్నారు. దొడ్డి కొమురయ్య ఒక సాధారణ గొర్రెల కాపరి కుటుంబంలో జన్మించిన యువకుడని నిజాం పాలనలో భూస్వాములు దొరలు రైతులను కూలీలను దోపిడీ చేస్తూ వెట్టిచాకిరి అన్యాయమైన పన్నులతో అణిచివేస్తూన సందర్భంలో ఆంధ్ర మహాసభ ఆధ్వర్యంలో రైతులు కమ్యూనిస్టు నాయకులు అన్యాయాలకు వ్యతిరేకంగా పోరాడారని వివరించారు. ఆదివాసులు, మైనార్టీలు, మహిళలు ఇతర అణగారిన తరగతులపై జరుగుతున్న దాడులకు వ్యతిరేకంగా పోరాటాల హక్కుల కోసం కొమురయ్య స్ఫూర్తితో ఉద్యమించాలన్నారు. కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు రాపర్తి రాజు, జిల్లా కమిటీ సభ్యులు బూడిది గోపి, సుంచు విజయేందర్, భూక్య చందు నాయక్, పోతుకునూరి ఉపేందర్, హలో నాగరాజు, పట్టణ నాయకులు బాల్నే వెంకట మల్లయ్య, కళ్యాణం లింగం, లలిత, కళ్యాణి, ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు.

# గొల్లకురుమలు ఐక్యంగా ఉండాలి



**జనగామ, మన చౌరాస్తా:** దొడ్డి కొమురయ్య ఆశ సాధనకు గొల్లకురుమలు ఐక్య ఉద్యమం చేయాలని గొర్రెల, మేకల పెంపకందారుల సంఘం జనగామ జిల్లా అధ్యక్షుడు మోటె దేవేందర్ పిలుపునిచ్చారు. గొర్రెల, మేకల పెంపకందారుల సంఘం జనగామ జిల్లా కమీటి దొడ్డి కొమరయ్య వర్ధంతి కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా పట్టణంలో ఉన్న కొమురయ్య విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం సంఘం జిల్లా అధ్యక్షుడు మోటే దేవేందర్ మాట్లాడుతూ దొడ్డి కొమురయ్య నైజాం అల్లరి మూకలు, విస్నూర్ తుపాకి తూటాలకు నేలరాలిన అరుణతార అని అన్నారు. కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షుడు గుండా వెంకటయ్య. జనగామ టౌన్ అధ్యక్షులు ఉలిగిల్ల చంద్రయ్య, దేవరుప్పుల మండల అధ్యక్షుడు బుమాండ్ల కుమారస్వామి తదితరులు పాల్గొన్నారు.



# కొమురయ్యకు ఘన నివాళి

**బచ్చనపేట, మన చౌరాస్తా :** తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట యోధుడు దొడ్డి కొమురయ్య వర్ధంతి సందర్భంగా మండలంలోని కొన్నే గ్రామంలో కురుమ సంఘం ఆధ్వర్యంలో ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన చేసిన త్యాగాలను గుర్తు చేసుకున్నారు. కార్యక్రమంలో కురుమ సంఘం నాయకులు శ్రీనివాస్, సిద్ధిరాములు, సిద్ధులు, రమేష్, రాములు, మల్లేష్, నరేష్ తదితరులు పాల్గొన్నారు.

# సైబర్ నేరాలపై అవగాహన

**మన చౌరాస్తా, బచ్చన్నపేట : మండలంలోని పోచ్చన్నపేటలో పోలీసు శాఖ ఆధ్వర్యంలో సైబర్ నేరాలు, మాదకద్రవ్యాల నియంత్రపై స్థానికులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో నర్మెట్ట సీఐ అబ్బయ్య పాల్గొని మాట్లాడుతూ నేర నియంత్రణకు ప్రతి ఒక్కరూ సహకరించాలని కోరారు. మాదకద్రవ్యాలకు యువత దూరంగా ఉండాలని సూచించారు.**



# యోగా సింధూరంలో పాల్గొనాలి

**నల్లగొండ, మన చౌరాస్తా :** యోగ సింధూర్ ఆధ్వర్యంలో యోగ దినోత్సవం సందర్భంగా లక్ష మందితో చేసినందుకుగాను ఈనెల 6న హైదరాబాద్ గచ్చిబౌలిలోని టీ హబ్ లో ఏర్పాటు చేసిన సభ పోస్టర్‌ను యోగ సింధూర రాష్ట్ర అధ్యక్షుడు కె.శివదుర్గా ప్రసాద్, యోగా సింధూర్ ఫౌండర్ డాక్టర్ యోగ నారాయణ సత్య సాయి నిత్య యోగ ధ్యాన కేంద్రంలో ఆవిష్కరించి మాట్లాడారు. ఈ సందర్భంగా జరిగే కార్యక్రమంలో యోగ నిష్ణాతులను, సైనిక సంక్షేమ సంఘం కు మూడు లక్షల 40 వేల రూపాయల ఆర్థిక సాయం అందజేయనున్నట్లు తెలిపారు. యోగ సాధకులు అందరూ కార్యక్రమంలో పాల్గొనాలని కోరారు. కార్యక్రమంలో విద్యుత్ శాఖ ఏడి రామడుగు శ్రీధర్, యోగా గురుజి రాపోలు వెంకటేశ్వర్లు, యోగా ఇన్‌స్ట్రక్టర్ సింగం ప్రవీణ్, యోగా సాధకులు ఆలంపల్లి చంద్రశేఖర్, యాలాద్రి, చౌకారపు వెంకన్న, రవికాంత్, రవీందర్ రెడ్డి, నరసింహారెడ్డి, నారాయణరెడ్డి, పోగుల రమేష్, కారింగు శ్రీనివాస్, భూషణ్, భార్గవి శ్రీనివాస్, నిరంజన్, రాజీవ్ తదితరులు పాల్గొన్నారు.



# ప్రాథమిక పాఠశాలల్లో పూర్వ విద్యను ప్రవేశపట్టాలి

### టీఎస్‌యూటీఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు రవి

**జాఫర్‌గఢ్, మన చౌరాస్తా :** అన్ని ప్రాథమిక పాఠశాలలో పూర్వ ప్రాథమిక విద్యను ప్రవేశపట్టాలని టీఎస్ యూటీఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు చావ రవి అన్నారు. తెలంగాణ రాష్ట్ర ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ వరంగల్ జిల్లా ఆడిట్ కమిటీ సభ్యుడు పోశాల కుమార్ స్వామి ఉద్యోగ విరమణ తిమ్మాపూర్ లోని గౌట్ ఏడెడ్ నూతన విద్యా నిలయంలో శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయుడు పోశాల కుమారస్వామి ఘనంగా సన్మానించారు. అనంతరం రాష్ట్ర అధ్యక్షుడు రవి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో ఈ విద్యా సంవత్సరం ప్రాథమిక పాఠశాలలో విద్యార్థుల నమోదు పెరిగిందని, దీనికి గల కారణం ప్రాథమిక పాఠశాలలో పూర్వ ప్రాథమిక విద్యను ప్రవేశపెట్టడమే అని అన్నారు. తెలంగాణ రాష్ట్రంలో ప్రభుత్వ పాఠశాలల బలోపేతం కావాలన్నా, ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల నమోదు పెరగాలన్న ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో పూర్వ ప్రాథమిక విద్యను ప్రవేశపెట్టాలని స్వయంగా రాష్ట్ర ముఖ్యమంత్రి అనుముల రేవంత్ రెడ్డి అన్నారని గుర్తు చేశారు. కానీ రాష్ట్రంలో కేవలం 210 పాఠశాలల్లో మాత్రమే పూర్వ ప్రాథమిక విద్యను ప్రవేశపెట్టడం బాధాకరం అన్నారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం ప్రభుత్వ పాఠశాలలో నమోదు శాతం పెరగకపోవటానికి కారణం పూర్వ ప్రాథమిక విద్య లేకపోవటమే అని గుర్తించి రాష్ట్రంలోని అన్ని ప్రాథమిక పాఠశాలలో పూర్వ ప్రాథమిక విద్యను ప్రవేశపెట్టాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అలాగే ఖాళీగా ఉపాధ్యాయ పోస్టులను వెంటనే భర్తీ చేయాలని కోరారు. కార్యక్రమంలో వరంగల్ జిల్లా అధ్యక్షులు తాటికాయల కుమార్, ప్రధాన కార్యదర్శి సుజన్ ప్రసాదరావు, ఆడిట్ కమిటీ సభ్యులు దుప్పటి కిరణ్ కుమార్, వరంగల్ ఆడిట్ కమిటీ కన్వీనర్ కర్ణాకర్, రమేష్ పాల్గొన్నారు.

# తహసీల్దార్‌ను కలిసిన కాంగ్రెస్ నాయకులు



**బచ్చనపేట, మన చౌరాస్తా :** నర్మెట్ట మండల తహసీల్దార్ గా విధులు నిర్వహించి బదిలీపై బచ్చన్నపేటకు వచ్చిన తహసీల్దార్ రామానుజాచారిని శుక్రవారం కాంగ్రెస్ నాయకులు మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా శాలువాతో ఆయనను సన్మానించారు. అనంతరం ప్రజల భూ సమస్యలపై ఎప్పుడూ అందుబాటులో ఉండి రైతులకు న్యాయం జరిగే విధంగా చూడాలని తహసీల్దార్‌ను కోరారు. కార్యక్రమంలో చేర్యాల మార్కెట్ కమిటీ చైర్మన్ నల్లనాగుల శ్వేత వెంకన్న, ఎంపీటీసీ మసూద్, ప్రధాన కార్యదర్శి ఎల్లయ్య, సీనియర్ నాయకులు విద్యనాథ్, బాలకిషన్ గౌడ్, ఇజ్జగిరి రాములు, జ్యోతి భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.





# ప్రతి ఉద్యోగి విరమణ సాధారణం

**హనుమకొండ, మన చౌరాస్తా :** ప్రతి ఉద్యోగి పదవి విరమణ సర్వసాధారణమని హనుమకొండ జిల్లా పెన్షనర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు ఇ.నరసింహారెడ్డి అన్నారు. ఎస్ఆర్ఎస్పీలో పనిచేసి పదవీ విరమణ పొందిన ఎస్.రామ్ రెడ్డి, బి.రామ్మూర్తి, సిహెచ్ శ్రీనివాసరావులకు మిత్రమండలి సంక్షేమ సహకార పరపతి సంఘం ఆధ్వర్యంలో శుక్రవారం పదవి విరమణ అభినందన సభ నిర్వహించారు. కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై వారిని అభినందించి మాట్లాడుతూ తాను ఉద్యోగ సమయంలో చేసిన సేవలను గుర్తు చేసుకునే అవకాశాన్ని కల్పించిన మిత్రమండలికి ఆయన అభినందనలు తెలిపారు. మిత్రమండలి సభ్యులతో పాటు పలువురు వారికి అభినందించి శుభాకాంక్షలు తెలిపారు. విశిష్ట అతిథులుగా పెన్షనర్స్ స్టేట్ అసోసియేట్ ప్రెసిడెంట్ వీరస్వామి, హనుమకొండ జిల్లా పెన్షనర్స్ అసోసియేట్ ప్రెసిడెంట్ సమ్మారెడ్డి, ఎస్ ఆర్ ఎస్ పి చింతగట్టు క్యాంప్ పెన్షనర్స్ అధ్యక్షుడు ఏ వెంకటేశం, మిత్ర మండలి అధ్యక్షుడు కే జలంధర్, ఉపాధ్యక్షులు పి శ్యాంసుందర్ రెడ్డి, సెక్రెటరీ వి రవీందర్, ట్రెజరర్ వై కృష్ణారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## జోరుగా బతుకమ్మ కుంట అభివృద్ధి పనులు

జనగామ జిల్లా కేంద్రంలో రూ.1.50 కోట్ల చేపట్టిన బతుకమ్మ కుంట సుందరీ కరణ పనులను జోరుగా సాగుతున్నాయి. శుక్రవారం అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు పింకేష్ కుమార్ మున్సిపాలిటీ అభివృద్ధి పనులను సంబంధిత ఇంజనీరింగ్ అధికారులతో పనులపై సమీక్ష నిర్వహించారు. తర్వగా పనులు పూర్తి చేయాలని ఆదేశించారు. - మన చౌరాస్తా, జనగామ











# ముగిసిన కోలాటాల శిక్షణ

**జనగామ, మన చౌరాస్తా :** తెలంగాణ ప్రభుత్వం భాషా సాంస్కృతిక శాఖ ఆధ్వర్యంలో ప్రజాకళల పరిరక్షణలో భాగంగా మహిళా బోనాల కోలాటం కార్యాశాల ముగింపు ఉత్సవం జనగామ జిల్లా కేంద్రంలోని జూబ్లీ ఫంక్షన్ హాల్ లో అంగరంగ వైభవంగా నిర్వహించారు. గత 20వ తేదీన 17వ వార్డులోని సంజయ్ నగర్ కమ్యూనిటీ హాల్ లో ప్రారంభమైన కార్యశాల 51 మంది ఆడబిడ్డలతో 15 రోజులపాటు నిర్విరామంగా కొనసాగిన ఈ శిక్షణ శిబిరం అద్భుతమైన కళా ప్రదర్శనలతో అట్టహాసంగా ముగిసింది.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా అరుణోదయ కల్చరల్ ఫెడరేషన్ చైర్‌పర్సన్ విమలక్క పాల్గొని సర్టిఫికెట్లను అందజేశారు. విశిష్ట అతిథులుగా తెలంగాణ రాష్ట్ర ఒగ్గు బీర్ల కళాకారుల సంక్షేమ సంఘం అధ్యక్షుడు ఒగ్గు ధర్మయ్య, గౌరవ అతిథిగా బోనాల కోలాటం కళారూపం సృష్టికర్త కవి కళా రత్న బిరుదాంకితులు కనకంచి పాపయ్య, మాజీ కౌన్సిలర్లు జక్కుల అనిత, పాండు, బీజేపీ సీనియర్ నాయకులు కొంతం శ్రీనివాస్, జనగామ కిసాన్ కాంగ్రెస్ అధ్యక్షుడు మోటె శ్రీనివాస్, కాంగ్రెస్ జనగామ నియోజకవర్గం సోషల్ మీడియా కోఆర్డినేటర్ పిట్టల సతీష్, సాదిక్ అలీ, జనగామ జిల్లా ఒగ్గు సంఘం అధ్యక్షుడు బండి వీరస్వామి, రాష్ట్ర పంబాల సంఘం కార్యదర్శి పగిడిపల్లి సుధాకర్, పరకాల శ్రీనివాస్, కొత్తపెల్లి సమ్మయ్య, గొరిగే నీలమ్మ, పుల్లూరి స్వామిచ, ప్రధాన శిక్షకులుగా అమర మంగమ్మ తదితరులు పాల్గొన్నారు.



## దొడ్డి కొమురయ్యకు ఘన నివాళి

**జనగామ, మన చౌరాస్తా:** దొడ్డి కొమురయ్య పోరాట స్ఫూర్తిని ప్రతి ఒక్కరూ కొనసాగించాలని జనగామ జిల్లా ఆర్టీఏ మెంబర్ చిలువేరు అభి గౌడ్ అన్నారు. కొమురయ్య వర్ధంతి సందర్భంగా పట్టణంలోని ఆయన విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అభిగౌడ్ వెంట కాంగ్రెస్ సీనియర్ నాయకులు దూడల సిద్దయ్య, జాయ మల్లేష్, బచ్చన్నపేట మండల పార్టీ అధ్యక్షుడు బాల్ రెడ్డి ఉన్నారు.